# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి

**- కెసికెనాల్, ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టుల ఆయకట్టులకు భరోసా కల్పించాలి**



**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం తక్షణమే చేపట్టి, కెసికెనాల్, తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్ఎల్సీ), ఆర్డీఎస్ (తెలంగాణ) ఆయకట్టును పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాన ఆవశ్యకతను వివరిస్తు రాసిన ఉత్తరాన్ని ముఖ్యమ ంత్రికి పంపినట్లు బొజ్జా ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో దేశంలోనే అతిపురాతన సాగునీటి వ్యవస్థగా ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపు పొందిన కర్నూలు కడప కెనాల్ (కెసికెనాల్) ద్వారా 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. అలాగే ఎల్ఎల్సీ ఆర్డీఎస్ ప్రాజెక్టులో రాయలసీమ పశ్చిమ కర్నూలు ప్రాంతం మరియు తెలంగాణలోని కరువుపీడిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీటికి ప్రధాన అధారాలుగా ఉన్నాయన్నారు. తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న కర్నూలు నగరం పశ్చిమప్రాంత లక్షలాది ప్రజలకు ఈగుండ్రేవుల నిర్మాణం ద్వారా శాశ్వత తాగునీటి సమస్యను నిర్మూలించవచ్చని లేఖలో పేర్కొన్నారు. తుంగభద్ర, కృష్ణాజలాలను రెండు రాష్ట్రాల ప్రయోజనార్థం సమర్థంగా వినియోగించాలని ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు ప్రస్తావిస్తున్నా ప్రస్తుత సందర్భాన్ని స్వాగతిస్తు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి అత్యున్నత ప్రాధాన్యతతో చేపట్టి అంతరా ష్ట్ర సమన్వయంతో తక్షణ అమలు దిశగా అవసరమైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈప్రాజెక్టు అమలులో రాయలసీమ, తెలంగాణలోని వెనకబడిన ప్రాంతాల లక్షలాది ప్రజలకు, దీర్ఘకాలిక, జలభద్రత, సాగునీటి తత్వం సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏర్వ రామచంద్రారెడ్డి, సౌదాగర్ కాశీమియ, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరిలు పాల్గొన్నారు.

# 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ



**నందికొట్కూరు, జనవరి 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర 2026 క్యాలండర్‌ను పి.పాండురంగయ్య ఎస్ఈ (హెచ్ఎన్ఎస్ఎస్,సర్కిల్-1), ఎన్.ప్రసాద్‌రావు ఈఈ, ఎస్ఎకె జిలాని సూపరింటెండెంట్ విడుదల చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తాలుకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్.నర్సరాజు, పి.భువనేశ్వరి, పి.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి




**జూపాడుబంగ్లా, జనవరి 13, ప్రభాతవార్త:** ప్రతి రైతు స్తానిక రైతు సేవా కేంద్రం నందు విశిష్ట సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని 80.బన్నూరు గ్రామ నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు రిజిస్ట్రేషన్ కాని ఎడల ప్రధాన మంత్రి కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలకు అర్హులు కారని, కావున తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఖరీఫ్ నందు వేసిన కంది పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని దీనికి రిజిస్ట్రేషన్ తప్పని సరి అని వారు తెలిపారు.

# వైసిపి కార్యకర్త ఈడిగ గోపాల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే..

**తుగ్గలి, జనవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త ఈడిగ గోపాల్ తన పొలంలో విధ్యుత్ షాక్ కు గురై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం ఈ విషయం తెలియడంతో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆసుపత్రిలో పరామర్శించారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. ఐటి వింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఈడిగ రాముడు పాల్గొన్నారు.



# ఆలూరు చెక్ పోస్టు వద్ద పొంచి ఉన్న ప్రమాదం

**- ఏడాదిగా చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు - అదమరిస్తే ఆస్పత్రికే**

**ఆలూరు, జనవరి 13, ప్రభాతవార్త:** ఏడాది కాలంగా ఆలూరు చెక్ పోస్టు వద్ద భారీగా గుంతపడి ప్రమాదకరంగా ఉన్న అర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారని పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏమాత్రం అదమరిస్తే అత్యంత సమీపంలో ఉన్న ప్రభుత్వ అస్పత్రిలో చేరాల్సిందేనని పాదాచారులు, వాహనాదారులు వాపోతున్నారు. ఈ విషయంపై అనేక సార్లు పత్రికల ద్వారా తెలిపిన పంచాయితీ, అర్ అ ండ్ బి అధికారులు స్పంచడంలేదు. నిత్యం వందలాది ద్విచక్రవాహనాలు, బస్సులు, లారీలు ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నాయి దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నదని స్తానికులు తెలిపారు. రాత్రులందు ఎంతో మంది ఈ కల్వర్టు గుంతలో పడి గాయాలపాలయ్యారు. ఈ కల్వర్టు గుంత మరమ్మత్తులు చేసేందుకు గ్రామ పంచాయితీ అధికారులు మాకు సంభంధం లేదంటే ఆర్ అండ్ బి అధికారులు మాకు సంభంధం లేదంటు ఒకరిపై ఒకరు చెప్పుకుంటు కాలయాపన చేస్తున్నారని స్తానికులు తెలిపారు. ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఏడాది కాలంగా సమస్యాత్మకంగా ఉన్న కల్వర్టు గుంతకు మరమ్మత్తులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరారు.



# 18న ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి



**పత్తికొండ, జనవరి 13, ప్రభాతవార్త:**

ఈ నెల 18న తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం లో జరిగే సిపిఐ శత వార్షికోత్స వాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఐ శతవార్షికోత్సవం సంధర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుండి పట్టణంలో 100 బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదట నినాదం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన తెలిపారు. ఖమ్మంలో జరిగే ముగింపు సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.భీమలింగప్ప, నభిరసూల్, కారుమంచి, రామాంజనేయులు, గురుదాస్, కారన్న, నెట్టేకంఠయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అడవి కాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో ఈనెల 23న జరిగే వసంతపంచమి వేడుకలకు కొలనుభారతి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎలాంటి కాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు అటవీశాఖ డివిజన్ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పన్ అటవీశాఖ సిబ్బందికి సూచించారు. ఆయన కొలనుభారతి క్షేత్రంలో ఈనెల 23న జరగనున్న వసంత పంచమి ఏర్పాట్లను మంగళశారం పరిశీలించారు. నిషేధిత ప్లాస్టిక్, ఇతర కాలుష్య పదార్థాలు అటవీప్రాంతంలో వేయకుండా చూసుకోవాలన్నారు. వన్యప్రాణులకు ఇబ్బందులు రాకుండా వేడుకలు జరిగేలా చూడాలన్నారు. ఫారెస్టు రైంజ్ అఫీర్ ప్రణిత, ఫారెస్టు సెక్షన్ అఫీసర్ జ్యోతి స్వరూప్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలే లేని సర్వసభ్య సమావేశం..

**: సర్పంచ్‌లకు చివరి మండల సమావేశం.. : ఐదేళ్ల పాలనకు సర్పంచ్‌లను గౌరవించని మండల స్థాయి అధికారులు.. : పారితోషాలకోసం సర్పంచ్‌లు ఆరాటం.. : తూతూ మంత్రంగా ముగిసిన మండల సమావేశం..**



**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** గత ఐదేళ్లుగా గ్రామాల్లో తమ వంతు పరిపాలన అందించిన గ్రామ సర్పంచ్‌లకు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం చివరిది..ఎందుకంటే 90 రోజులకొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశంకు సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి అవుతుంది.. మంగళవారం జరిగిన సమావేశం తిరిగి మార్చి నెల 12వ తేదిన జరగాల్సి ఉంది.. అయితే సర్పంచ్‌ల పదవి కాలం అప్పటికే పూర్తి అవుతుంది.. దీంతో మరో సమావేశానికి సర్పంచ్‌లకు అర్హత ఉండదు..అందుకే సర్పంచ్‌లకు ఇదే చివరి సమావేశం అయింది. అయితే ఐదేళ్ల పాటు కొనసాగిన సర్పంచ్‌లకు వారు నిర్వహించిన పదవికి గాను సర్వసభ్య సమావేశంలో మండల స్థాయి అధికారులు ఏమాత్రం వారిని గౌరవించలేదు..మండల పాలనకు సమన్వయంగా ఉంటున్న గ్రామ పాలనకు సంబందించిన సర్పంచ్‌లను కనీసం సమావేశంలో గౌరవించక పోవడంతో వారు ముఖాలు చిన్నబుచ్చుకున్నారు..తమను గౌరవించకున్నా తమకు రావాల్సిన గౌరవవేతనం ఇవ్వాలని ఆరాటం చెందారు..ప్రభుత్వం నుండి రాలేదని అధికారులు దాటవేసారు.. ఏది ఏమైనా మండలానికి పట్టుకొమ్మలైన గ్రామాల ప్రథమ పౌరులైన సర్పంచ్‌లను గౌరవించకపోవడంతో విమర్శలు వెల్లువెత్తాయి..దీంతో సర్వసభ్యసమావేశం తూతూ మంత్రంగా ముగిసింది..

**సమస్యలే లేని సమావేశం :-** మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్యసమావేశంలో ఎలాంటి సమ్యలను ఎవ్వరు కూడా ప్రశ్నించలేదు..పేలావలనంగా ఈ సమావేశం జరిగింది..కోసిగి ఎంపిపి లవకుశ ఈరన్న అధ్యక్షతన మంగళవారం కోసిగి మండల సర్వసభ్య సమావేశంను ఎంపిడీవో ఇబ్రహీం, తహశీల్దార్ వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సమావేశంలో చివరి సారిగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు హాజరు కావడంతో సభ కాస్తా కళకళలాడింది.. కానీ అధికారులు తెలుపుతున్న విషయాలను ప్రశ్నించే గౌరవ సభ్యులే లేకపోయారు.. దీంతో తూతూమంత్రంగా కేవలం గంటలోపే పలు విషయాలను చర్చించి ముగించేసారు..సర్పంచ్‌లకు ఇదే చివరి సారి సమావేశం అని చెప్పారే కానీ ఎలాంటి గౌరవం చూపలేదు..ఏదీ ఏమైన గౌరవ సర్పంచ్‌లపై అధికారులకు ఉన్న అభిమానం అనేది తెలిసేలా చేసారు..వచ్చిన వారికి బిస్కట్లు ఇచ్చి పంపించారు..సమస్యలపై ఎలాంటి చర్చ జరగలేదు..దీంతో సభ నిశ్శబ్దంగా ముగిసింది..ఈ సమావేశంలో డిప్యూటి ఎంపీడీవో ఈశ్వరయ్య, ఇంజనీర్లు మాలిక్, తిమ్మరాజు, స్వరూప్, ఉపాది ఏపివో ఖాలీక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయిని, మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, పాల్గొన్నారు..

# విద్యాపరిపాలన మరింత సులభతరం



**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి :** మండలస్థాయిలో విద్యా వ్యవస్థకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, కూటమి ప్రభుత్వం కృషిచేసో ందని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో 7 సెంట్ల స్థలంలో రూ.40 లక్షల నిధులతో మండల విద్యాశాఖాధికారి కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యాపరిపాలన మరింత సులభతరం చేస్తు ఈనూతన భవనం ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో గోస్పాడు గ్రామ సర్పంచ్ ప్రమిళ, గోస్పాడు మండల తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఉర్దూ డైరెక్టర్ అస్ముద్దీన్, గోస్పాడు టీడీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, యాళ్లూరు వెంకటరెడ్డి, వీర సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వుశేన్, మనోజ్, మాజీ ఎంపిటీసీ ఉశేని, శ్రీనివాసయాదవ్, జిల్లెల సదాశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె వుశేని, పాల్గొన్నారు.

# కెసికెనాల్‌లో గుర్తుతెలియని శవం లభ్యం

**పాములపాడు, జనవరి 13, ప్రభాతవార్తః** కెసికెనాల్‌లో గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పాములపాడు సమీపలోని కెసికెనాల్‌లో గుర్తుతెలియని శవం మంగళవారం 11 గంటల సమయంలో లభ్యమైనట్లు తెలిపారు. ఈమృతదేహానికి ఆకుపచ్చ కలర్ సర్టకు గీతలు కలిగి ఉండి, జీన్స్ పాయింట్ ధరించినట్లు తెలిపారు. అతని వద్ద 8977892201 నంబర్ గల కీ ప్యాడ్ మొబైల్ లభించినట్లు తెలిపారు. ఇతను దాదాపుగా 5 రోజుల క్రితమే నీటిలో పడినట్లు తెలుస్తోందన్నారు. ఇతని సమాచారం ఏవరికైనా తెలిస్తే పాములపాడు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నం.9121101184, ఆత్మకూరు రూరల్ సిఐ నం.9121101181లకు సమాచారం ఇవాల్సిందిగా ఎస్ఐ తెలిపారు.

# పేద ప్రజల కోసం పేదల పెద్దన్నగా గోళ్ళ రాజేష్



**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి :** పేద ప్రజల కోసం పేదల పెద్దన్నగా గోళ్ళ రాజేష్ ఒకరూపాయికే పుల్కాలు, కర్రీతో పాటు ఒక్కరూపాయికే వెజిటబుల్ పలావ్ కర్రి ప్రజలకు నిరంతరాయంగా అందిస్తున్నారు. సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సంగమిత్ర బాలుర గృహం పక్క సలీంనగర్ వెళ్లె మార్గ మధ్యలో ఏర్పాటు చేసిన పేద ప్రజల కోసం కేవలం ఒకరూపాయికి జొన్నరొట్టె పప్పు పథకాన్ని ప్రారంభించారు. టెక్కె మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు బిసి ఉశేన్ సాహేబ్ ప్రజలకు రొట్టె పప్పును అందించి ఈకార్యక్రమం ప్రారంభించారు. ఉపాధ్యాయులు బీసీ చిన్న వుశేన్ సాహేబ్ మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేద ప్రజలందరికి నిజంగానే పేదల పెద్దన్నగా ప్రజలందరికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు, ఆర్థికసహకారాలు మరో వైపు కౌలు రైతులకు ఆర్థికంగా అదుకున్నారన్నారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు ప్రతినెల రూ.2 వేల ప్రకారం రెండు విడుత లుగా అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్య క్రమాల నిర్వాహకులు ఏపీడబ్ల్యూజే నంద్యాల ఉపాధ్యక్షులు సీనియర్ రిపోర్టర్ నూర్‌బాష మాట్లాడుతూ నిజంగా నంద్యాల ప్రజలకు గోళ్ళ రాజేష్ అన్న చేస్తున సేవా కార్యక్రమాల వల్ల ప్రజలు గోళ్ళ రాజేష్‌పై చాల ప్రేమాభిమానాలు కురిపిస్తున్నారని వారిని ఆశీర్వదిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహకులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు తనది పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల వైస్ చైర్మన్‌కు సన్మానం



**బనగానపల్లె, జనవరి 13, ప్రభాతవార్త :** మాలమహానాడు జె.ఏ.సి ఆధ్వర్యంలో మంగళ వారం జాతీయ మానవహక్కుల వైస్ చైర్మన్ ఆరు కంబగిరిని బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు కంబగిరికి పూలమాలలు శాలువాతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంను బహుకరించారు. మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ కంబగిరి దళిత బహుజనుల హక్కుల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కే శివుడు అంబాపురం పూల కంటే వెంకటేశు ముస్లిం మైనార్టీ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు గాజుల గౌస్ పీరా తదితర ప్రజా సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ విద్యార్థులకు మోటార్ బైక్‌లు ఇవ్వరాదు

**-సిఐ రమేష్‌బాబు**



**కొలిమిగుండ్ల, జనవరి 13, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు సిఐ రమేష్‌బాబు తమ మైనర్ పిల్లలకు మోటార్ బైక్‌లు ఇవ్వరాదని విద్యార్థుల తల్లిదండ్రులకు సిఐ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర ్భంగా విద్యార్థులకు సెలవులు కావడంతో విద్యార్థులకు తల్లిదండ్రులు మోటార్ బైక్‌లు ఇస్తే పిల ్లలు స్పీడ్‌గా పోయి ప్రమాదాలకు గురవుతున్నారని తల్లిదండ్రుల తప్పిదం అవుతుందని ఈసందర్భంగా తల్లిదండ్రులకు హెచ్చరికలు చేశారు. ప్రతిఒక్కరు పండుగ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఏ ఇంటిలో కూడ విషాద సంఘటనలు జరగరాదని మండల ప్రజలను కోరారు.

# జిల్లా స్థూలదేశీయోత్పత్తి వృద్దే లక్ష్యంగా సమగ్ర ప్రణాళికలు

**- స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా అభివృద్ధికి బలమైన అడుగులు**

**- జిల్లా విజన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి**



**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా స్థూల దేశీయోత్పత్తి (డీడీపి) పెంపును లక్ష్యంగా చేసుకొని స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా సమగ్రంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్వర్ణాంధ్ర-2047 జిల్లా విజన్ ప్లాన్ యూనిట్‌లో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి, పీ-4 (ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం జిల్లా ప్రగతి సూచికలపై జిల్లాకలెక్టర్ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీపీవో ఓబులేసు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లాస్థాయిలో కలెక్టరేట్‌లో జిల్లా విజన్‌ప్లాన్ యూనిట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు 7 నియోజకవర్గాల పరిధిలో కూడ ప్రత్యేక విజన్‌ప్లాన్ యూనిట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయా యూనిట్‌లలో విధులు నిర్వహించెందుకు యంగ్ ప్రొఫెషనల్స్ (యువ నిపుణులు)లను నియమించామని వీరంతా వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవా రంగం అభివృద్ధిపై దృష్టిసారిస్తు మండలాల స్థాయిలో ప్రగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ప్రతివిభాగంలో కనీసం15 శాతం పురోగతి సాధించాల్సి ఉందని అందుకు అనుగుణంగా ఉత్తమ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి జిల్లా, రాష్ట్రస్థాయిలో అమలుచేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తలసరి ఆదాయం అధికంగా (రూ.3లక్షలకు పైగా) ఉన్న మండలంగా మహానంది ఉండగా, తక్కువ తలసరి ఆదాయం (లక్ష వరకు) ఉన్న మండలాలుగా నందికోట్కూరు. పగిద్యాల ఉన్నాయని వివరించారు. అన్ని మండలాల్లో సమానమైన తలసరి ఆదాయం సాధించడంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లాస్థూల దేశీయోత్పత్తి పెరిగేలా విజన్‌ప్లాన్ యూనిట్‌ను నిరంతరం సమీక్షను నిర్వహిస్తు అమలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా పీ-4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 4,585 మంది మార్గదర్శులుగా నమోదు కాగ 36,767 బంగారు కుటుంబాలున్నాయని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకున ్న వారు పొందుతున ్న ప్రయోజనాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రగతి సూచికల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా కీ ఫరా ్మెన్స్ ఇండికేటర్‌లను ఎప్పటికప్పుడు నమోదుచేసి నవీకరించేలా చర్యలు తీసుకోవాలని విజన్‌ప్లాన్ యూనిట్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అదేశించారు.

# కందులు కొనుగోలు ప్రారంభం



**ఆదోని, జనవరి 13, ప్రభాతవార్త ;** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన కందులను నాఫెడ్ ద్వారా మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు చేపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే మంగళవారం కేడీసీఎంఎస్ ఇన్చార్జి మేనేజర్ జి.శిరీష ఆధ్వర్యంలో నాఫెడ్ సంస్థ ద్వారా కందులకు క్వింటానికి రూ,,8వేలు మద్దతు ధర కల్పిస్తూ రైతుల ద్వారా కొనుగోలు చేపట్టేందుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా చేతుల మీదగా ప్రారంభించారు. కెడిసిఎంఎస్ ఇంచార్జి మేనేజర్ జి.శిరీష మాట్లాడుతూ రైతులు ముందుగా సంబంధిత ఆధారాలతో పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల పండించిన కందులను నాఫెడ్ సంస్థకు అమ్మదలిచిన రైతులు కందులను గ్రేడింగ్ చేసి శుభ్రపరిచి అమ్మకానికి తీసుకురావాలన్నారు. రైతులు ఆధార్ కార్డు జిరాక్స్,పొలం పాస్ బుక్ జిరాక్స్,బ్యాంకు అకౌంట్ జిరాక్స్ జతపరిచి సంబంధిత అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎకరానికి 5క్వింటాల చొప్పున మాత్రమే కందులను అమ్ముకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదా అవకాశాన్ని అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 19 నుంచి ఉచిత పశువైద్యశిబిరం



**పాములపాడు, జనవరి 13, ప్రభాతవార్తః** ఈనెల 19 నుంచి 31 వరకు ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు వివిధ రకాల వైద్యసేవలు అందించబడతాయని తెలిపారు. ఆవులకు, గేదెలకు, గొర్రెలకు, మేకలకు, కోళ్ళకు గర్భకోశ వ్యాధుల చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణి వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధుల నిరా ్ధరణ పరీక్షలు, శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఊళ్ళకు వెళ్తున్నారా..! జాగ్రత్త..!



**సంజామల, జనవరి 13, ప్రభాతవార్తః** సంక్రాంతి పండుగ సందర్భంగా ఊళ్ళకు వెళ్తుంటే జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ రమణ హెచ్చరించారు. సంజామల మండలం ప్రజలకు ఊళ్ళకు వెళ్తున్నప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ రమణ మాట్లాడుతూ ఇంటికి తాళాలు వేసిన ఇళ్ళనే లక్ష్యంగా చేసుకొని చోరీకిలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇంట్లో బంగారు అభరణాలు, నగదు ఉంచుకోకుండా బ్యాంకు లాకర్లల్లో భద్రపరచుకోవాలని సూచించారు. ఊళ్ళకు వెళ్లన్నప్పుడు ఇంటిపక్క వ్యక్తులకు సమాచారం అందించి వెళ్లాలని సూచించారు. వీధుల్లో ఏవరైనా అనుమానస్పద వ్యక్తులను గుర్తిస్తే 100, 112లకు సమాచారం ఇవ్వాలనా ్నరు.

# రీ సర్వే పనుల పరిశీలన



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్తః** మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న మంగళవారం పరిశీలన చేశారు. ముందుగా గ్రౌండ్ ట్రూథింగ్ పనులను రైతు వివరాలను పరిశీలించారు. రైతులకు రీ సర్వేపై వున్న అనుమానాలను సందేహాలను, నివృత్తి చేశారు. రైతుల సహకారంతో సర్వే టీమ్‌లు కొలతలతో తేడాలు లేకుండా పక్కాగా చేయాలన్నారు. సర్వే పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్వో, సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయసేకరణ..

**కోవెలకుంట్ల, జనవరి 13, ప్రభాతవార్తః** 2026-27 ఆర్థికసంవత ్సరానికి సంబంధించి డిస్కం యొక్క ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, అవసరాల, విద్యుత్ చార్జీలపై ఈనెల 20న తిరుపతి నుండి, 22, 23 తేదిల్లో విజయవాడ నుండి, 27న కర్నూలు నుండి ఏపీఈఆర్సీ ఉన్నతాధికారులు హైబ్రీడ్ విధానంలో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహిస్తునా ్నరు. వినియోగదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నంద్యాల వారి కార్యాలయం నందు పవర్ హౌస్ కాంపౌండ్ నందు తెలిపిన తేదిల్లో హాజరై మీ విలువైన అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపగలరని కోరారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భౌతిక హాజరు ద్వారా, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4.40 గంటల వరకు విడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనగలరని పేరొ ్కన్నారు.

# రిపబ్లిక్ పరేడ్‌కు రుద్రవరం ఆదర్శపాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక




**రుద్రవరం, జనవరి 13, ప్రభాతవార్తః** రాబోయే జనవరి 26న నిర్వహించనున్న రిపబ్లిక్ దినోత ్సవం సందర్భంగా జరగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గణతంత్ర దినోత ్సవ పరేడ్ కార్యక్రమానికి రుద్రవరం ఆదర్శ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు అత్యంత గర్వకారణంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రతిష్టాత్మక రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌కు 9వ తరగతికి చెందిన విద్యార్థులు చరణ్‌కుమార్, బాలాజీ, హారిక, ఆశ్వితలు తమ క్రమశిక్షణ, దేశభక్తి, శారీరక ధృడత్వం, నిరంతర సాధనతో ఈ అరుదైన అవకాశాన్ని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో రిపబ్లిక్ పరేడ్ దినోత ్సవంలో పాల్గొడం విద్యార్థుల జీవితాల్లో మరిచిపోలేని అనుభవంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు పరేడ్‌కు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషించిన స్కౌట్ మాస్టర్ శ్రీనివాసులు, గైడ్ టీచర్ లక్ష్మి అంకితభావం, కృషి ప్రశంసనీయమని ప్రిన్సిపాల్ అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 10 నుండి 25 వరకు గుంటూరు నగరంలో ప్రత్యేక శిక్షణలో నడక విధానం, శారీరక వ్యాయామాలు, క్రమశిక్షణ, జాతీయ కార్యక్రమాల ప్రోటోకాల్‌పై సమగ్ర శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలు, సహకారం, ప్రోత్సాహం అందించిన జెడి తెహర సుల్తానా ఏఎంఓ నంద్యాల జిల్లా అధికారులకు, మండల అధికారులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైల ఆలయ నియమానుసారంగా పూజలు



**కొత్తపల్లె, జనవరి 13, ప్రభాతవార్తః** శ్రీశైల ఆలయ నియమానుసారంగా కొలనుభారతి పూజలు జరుగుతాయని శ్రీశైలం భ్రమరాంబికా ఆలయ ప్రధాన అర్చకులు విజయకుమార్ శర్మ అన్నారు. శ్రీశైల ఆలయ పురోహితు బృందం మంగళవారం కొలనుభారతి క్షే త్రాన్ని సందర్శించారు. శ్రీశైలం ఆలయం దత్తత తీసుకున్న తర్వాత కొలనుభారతి క్షేత్రంలో చేపట్టాల్సిన పూజా కార్యక్రమాలపై స్థానిక కొలనుభారతి ఆలయ పురోహితులతో చర్చించారు. ఈనెల 23న జరిగే వసంత పంచమికి వైభవంగా పూజా కార్య క్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# సమస్యలు పరిష్కారం కానప్పుడు సర్వసభ్య సమావేశాలెందుకు..!?

**– సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రశ్నించిన ప్రజాప్రతినిధుల**




**హొళగుంద, జనవరి 13, ప్రభాతవార్త;** సమస్యలు పరిష్కారం కానప్పుడు సర్వసభ్య సమావేశాలెందుకు అని ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, పరిష్కారం కావడం లేదని సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. మంగళవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ సింధువాళం గాదెమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ విజయలలిత, డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, జెడ్పీటీసీ కురువ బుజ్జమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. నిజంగా నష్టపోయిన ఉల్లి రైతులకు న్యాయం చేయాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని గజ్జహళ్లి ఎంపీటీసీ కెంచప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి జీవనోపాధి మిషన్ పేరుగా మార్చిందని, ఇకపై ఇదే పేరుతో అన్ని సేవలు యదావిధిగా కొనసాగుతాయన్నారు. గృహ నిర్మాణశాఖ తరపున ఏఈ రవివర్మ మాట్లాడుతూ కొత్త ఇళ్ల నిర్మాణాలకు ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదని వస్తే త్వరలో వాటిని అందరికీ అందేలా చూస్తామన్నారు. వేసవిలో మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎల్ఎల్‌సీ నీటిని ఆయా ఎస్ఎస్ ట్యాంకులకు పూర్తిగా నింపామని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంనీల అన్నారు. రైతులు ప్రతిఒక్కరూ రబీ సీజన్‌లో ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ పేర్కొన్నారు. అలాగే హార్టికల్చర్ అధికారి రఘు మాట్లాడుతూ ప్రస్తుతం తాము డివిజన్ పరిధిలో పనిచేస్తూ హొళగుందకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారని, అయితే నష్టపోయిన ఉల్లి రైతులకు ప్రభుత్వం ఇప్పటికే పరిహారాన్ని అందించిందని, మండలంలో సుమారుగా 344 ఎకరాల ఉల్లి సాగుకు గానూ రూ.68,99,44 పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. అయితే ఈ పరిహారం విషయంలో గజ్జహళ్లి గ్రామంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి కింది స్థాయి అధికారి గ్రామంలో పనిచేయకపోవడంతో గ్రామంలోని అనాధికారిక వ్యక్తికి లాగిన్ ఇచ్చి తమకు ఇష్టం వచ్చిన వారి పేర్లను ఎక్కించి ఉల్లి పరిహారం వచ్చేలా చేశారని, అవకతవకలకు పాల్పడిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హార్టికల్చర్ అధికారి రఘు అన్నారు. పీఆర్ ఏఈ యమునప్ప మాట్లాడుతూ గతంలో పంచాయతీరాజ్ శాఖ తరపున నిర్మించిన పనులకు వెంటనే బిల్లులో చెల్లించేందుకు ఆయా సర్పంచులు సంబంధిత పనులు చేసిన వారు వెంటనే బిల్లులు చేయించుకోవాలన్నారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు తలెత్తిన ఇబ్బందులను ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులకు విన్నవించారు. త్వరలోనే ఆయా శాఖల సమస్యలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ఓబులమ్మ, ఎల్ఎల్‌సీ వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఆర్ఐ మహేష్, నీతి అయోగ్ అధికారి రవిశంకర్, పంచాయతీ సెక్రటరీలు రాజశేఖర్‌గౌడ్, రాజకుమార్, రంగస్వామి, ఉమామహేశ్వరి, కె.నాగరాజు, నాగరాజు, వెటర్నరీ డాక్టర్ నరేష్‌కుమార్, సర్పంచులు విరుపాక్షిరెడ్డి, పెద్దింటి వెంకట్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, కోగిలతోట నాగప్పనాయుడు, నరసప్ప, ఎంపీటీసీ శివన్న, ఉరుకుందప్ప, కెంచప్ప, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాత విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 13, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హైదరబాద్ వాస్తవ్యులు జి.విజయకుమార్ అనుదాత రూ.1,00,001/–ల విరాళమును పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఎమ్మిగనూరు రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :** బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని పురస్కరించుకుని, ముగ్గుల పోటీలు ను పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో బుట్టా కార్యాలయం నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా బుట్ట ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠ పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు.ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి దాదాపు 137 మంది మహిళలు పాల్గొని సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా, సృజనాత్మకతను ప్రదర్శించేలా విభిన్న రంగులు, డిజైన్లతో అద్భుతమైన ముగ్గులు వేశారు. సంప్రదాయతతో పాటు ఆధునికతను మేళవించిన ఈ ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మొదటి బహుమతి సుష్మ రూ.20,000/,రెండవ బహుమతి కృష్ణవేణి రూ.15,000,,మూడవ బహుమతి అనురాధ రూ.10,000,నాలుగవ బహుమతి కీర్తి రూ.2,500/, విజేతలకు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ స్వయంగా నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సంప్రదాయాల జీవనాడులు. ముఖ్య శుభం–శాంతి–సమృద్ధికి ప్రతీకలు. ప్రతి ఇంటి ముందు వేయబడే ముగ్గులు సానుకూలతను ప్రసరింపజేస్తాయి. ఇలాంటి కళలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుందని వారన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్లు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై నిరంజన్ రెడ్డిని అభినందించిన తెలుగు తమ్ముళ్లు..

**: ఉత్తమ అవార్డు రావడం పట్ల హర్షం..**



**పెద్దకడబూరు, జనవరి 13, ప్రభాతవార్త :** పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్ కు కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలుగు తమ్ముళ్లు మండల కన్వీనర్ జి మల్లికార్జున జిల్లా జనరల్ సెక్రెటరీ బొగ్గుల ఏసేపు సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి దశరథ రాముడు మొట్రు రామాంజనేయులు తలారి అంజి నర్సింలు చిన్న తుంబలం టిడిపి నాయకులు నరసింహులు , లంబు హనుమంతు ,మధిర చంద్ర, నాగప్ప గంగులపాడు భాషా తదితరులు మంగళవారం ఎస్సై నిరంజన్ రెడ్డిని, ఏ ఎస్సై శివరాముల ను కలసి శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు రావడంతో రాష్ట్రంలోనే పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ కు ప్రత్యేక గుర్తింపు రావడం జరిగిందని ఇందుకు కృషి చేసిన ఎస్సై నిరంజన్ రెడ్డికి మరియు పోలీసులకు అభినందనలు తెలిపారు పోలీస్ స్టేషన్ అభివృద్ధికి , గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు మీ వంతు సహకారం అందించాలని టిడిపి నాయకులను ఎస్సై కోరారు

## ఘనంగా జాతర వేడుకలు



**అవుకు, జనవరి 13, ప్రభాతవార్త:** అవుకు మండల పరిధిలోని పిక్కర్లపల్లి తండా గ్రామంలో శ్రీ సంత సేవాలాల్ మహారాజ్, మారెమ్మతల్లి వార్షికోత్సవజాతర వేడుకలు మంగళవారం గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి లకు గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆదోని అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసీపీ కౌన్సిలర్లు..

**: బీజేపీ నాయకులు ఆవేదన మా వార్డులో మాకు అభివృద్ధి ముఖ్యం..**




**ఆదోని, జనవరి 13, ప్రభాతవార్త:** ఆదోని మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా కొట్టడంపై బీజేపీ నేతలు వెల్లాల లలితమ్మ, చిన్న, ఎవి సురేష్, పద్మావతి తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ నేతలకు పట్టణ అభివృద్ధి కంటే మున్సిపాలిటీ ద్వారా వచ్చే ఆదాయమే ముద్దని వారు విమర్శించారు. కొత్త చైర్మన్‌ను ఎన్నుకోవడానికి లక్షలాది రూపాయలు చేతులు మారాయని, ఇప్పుడు శానిటేషన్ ఉద్యోగాలు, కాంట్రాక్టు పనుల వాటాల పంపకాల్లో తేడాలు రావడంతోనే అభివృద్ధిని పక్కనపెట్టారని ఆరోపించారు. ఎమ్మెల్యే పార్థసారథి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా, కేవలం దోపిడీయే ధ్యేయంగా వైసీపీ ప్రవర్తిస్తోందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెబుతారని లలితమ్మ హెచ్చరించారు

## సచివాలయాన్ని తనిఖీ చేసిన డీడీఓ



**మద్దికెర, జనవరి 13, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బసినేపల్లి సచివాలయాన్ని మంగళవారంనాడు డీడీఓ రామచంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ, మండల విస్తరణాధికారి విజయలలిత తదితరులు పాల్గొన్నారు.

## తాండాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



**అవుకు, జనవరి 13, ప్రభాతవార్త:** అవుకు మండలం కొండమనాయునిపల్లి గ్రామానికి చంపావత్ భాస్కర్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అవుకు మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకుడు సీమ కృష్ణ రాథోడ్ తోపాటు గ్రామస్తులు భాస్కర్ నాయక్ ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవుకు మండల పరిధిలోని తాండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తాండ గ్రామాల సమస్యలపై పోరాటం చేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంపావత్ శ్రీరామ్ నాయక్, సాయి నాయక్, వెంకటేష్ నాయక్, భగ్గీ నాయక్, ఇంద్ర నాయక్ పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



**ఆదోని విద్య, జనవరి 13, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న ఖమ్మం పట్టణం నందు జరుగు శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆదోని పురవీధుల్లో బైక్ ర్యాలీని ఆ పార్టీ యువజన విభాగం పెద్ద ఎత్తున నిర్వహించింది ఈ ర్యాలీని సిపిఐ నాయకుడు అజయ్ బాబు బసాపురం గోపాల్ జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం పట్టణంలో భారీ ఎత్తున శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎందరో అమరవీరులను కోల్పోయిన ఎక్కడ రాజీ పడకుండా ఈ 100 సంవత్సరాలలో పేదల జీవితంలో వెలుగు నింపడానికి పార్టీ చేసిన కృషిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు లక్ష్మీనారాయణ అజిత్ గౌడ్ మండల సిపిఐ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులకు న్యాయం చేయాలి



**దేవనకొండ, జనవరి 13, ప్రభాతవార్త;** మండలంలో ఉల్లిని సాగుచేసిన రైతులకు వెంటనే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారంనాడు ఉల్లి రైతులకు న్యాయం చేయాలని రైతులు, ప్రజా సంఘాల నాయకులు తహసీల్దార్ కార్యాలయాన్ని రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన దిగ్బంధనం చేశారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలోని గుడిమిరాళ్ల, బేతపల్లి, చెల్లెలచెలిమల, కోటకొండ, బండపల్లి తదితర గ్రామాల్లో విరివిగా ఉల్లి పంట సాగుచేశారని, రెవెన్యూ, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు ప్రకటించినా పరిహారం రైతులకు అందడం లేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దీనిపై విచారణ చేపట్టి ఉల్లి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లి రైతులు, ప్రజా సంఘాల నాయకులు మహబూబ్‌బాసా, యూసుఫ్, వీరేంద్ర, వంశీ, శెట్టి గోపాల్, శ్రీనివాసులు, బోయ కిష్టన్న, ఆంజనేయ, రంగడు, రామకృష్ణారెడ్డి, జయుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదొడ్డిలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం

**– విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు – విద్యుత్‌శాఖ ఏఈ రవీంద్ర**



**దేవనకొండ, జనవరి 13, ప్రభాతవార్త;** మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో విద్యుత్‌శాఖ అధికారులు కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర మాట్లాడుతూ గ్రామంలో డ్యామేజీ ఉన్న స్తంభాలు వైరును గుర్తించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ ప్రజలు గ్రామంలోని విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా లో ఓల్టేజీ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌లు వెంకప్ప, మస్తాన్‌వలి, లైన్‌మెన్‌లు బసవరాజు, శ్రీనివాసులు, సుంకన్న, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఢిల్లీలో సత్తా చాటిన నందిని



**హొళగుంద, జనవరి 13, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి ఢిల్లీలో సత్తా చాటిందని తల్లిదండ్రులు బేగారి మల్లేష్, పార్వతి మంగళవారం తెలిపారు. మండలంలోని ఇంగళదహాల్ గ్రామానికి చెందిన బ్యాగరి మల్లేష్, పార్వతి దంపతుల కుమార్తె నందిని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకుంది. ప్రస్తుతం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర డ్యాన్స్ అండ్ సింగింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతోంది. గత రెండు రోజుల క్రితం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న వికసిత భారత్ యువజన కార్యక్రమంలో పాల్గొన్న నందిని ఫ్లోక్ సాంగ్ పాడి మొదటి బహుమతిని అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి ఢిల్లీలో ప్రధాని కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని నందిని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థిని నందినిని అభినందించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే..!

**– ఎస్ఐ విజయ్‌కుమార్**



**మంత్రాలయం, జనవరి 13, ప్రభాతవార్త;** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు తరలిస్తామని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మాధవరం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తామన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యం

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, జనవరి 13, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యమని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన మజ్జిగ రంగస్వామికి రూ.43,195 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అందజేశారు. ఎన్.రఘునాథ్‌రెడ్డి, యువ నాయులు ఎన్.రాకేష్‌రెడ్డి, రచ్చుమర్రి పోలి వీరేష్, పోలి శివప్ప, మజ్జిగ అయ్యన్న, కొలికి నాగేష్, బాధితుడికి చెక్కులను అందించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కందులు కొనుగోలు కార్యక్రమం ప్రారంభం




**మద్దికెర, జనవరి 13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని రైతు ఏవా కేంద్రంలో మంగళవారం కందుల కొనుగోలు కార్యక్రమాన్ని గూడూరు ధనుంజయుడు, మాజీ జెడ్పీటీసీ రాజన్న యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాన్ని గుర్తించి, గిట్టుబాటు ధర కల్పించడంలో టీడీపీ ప్రభుత్వం ఎప్పటికీ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవి, రామకృష్ణ, ఏఈఓ భోజరాజు, హరిత, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, వైస్ షాపు రంగయ్య, సొసైటీ డైరెక్టర్ ఆనంద్, పెరవలి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ 8 క్రికెట్ పోటీల్లో పోలీసుల జట్టు గెలుపు



**వెల్దుర్తి, జనవరి 13, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో సంక్రాంతి సందర్భంగా బిఎస్ఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో కీరి శేషులు బొమ్మన శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన సూపర్8 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో మంగళవారం బొమ్మన రమాకాంత్‌రెడ్డి జట్టు,పోలీసుల జట్టు పాల్గొన్నాయి.టాస్ గెలిసి బ్యాటింగ్ ఆరంభించిన బొమ్మనరమాకాంత్‌రెడ్డి జట్టు 8 ఓవర్లలో 66 పరుగులు చేశారు.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పోలీస్ జట్టు 3 వికెట్ల తేడాతో మూడు బంతులు ఉండగానే విజయం సాధించారు.వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు.వెల్దుర్తి,క్రిష్ణగిరి ఎస్సైలు నరేష్,క్రిష్ణమూర్తి మంచి ఆటతీరుతో యువతలో ఉత్సాహన్ని నింపారు.అనంతరం ఇరుజట్లు కలిసి విజేత ట్రోఫిని ఆవిష్కరించారు.క్రీడాకారులు పోటీలను స్నేహపూర్వకంగానే స్వీకరించాలన్నారు.మంచిగా ఆడుకోవాలని సిఐ సూచించారు.

## సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా..!

**: 1.8 కోట్ల ఋణాలు రైతులకు పంపిణీ.. : మరో కోటి ఋణాలకు ప్రతిపాదనలు !**

**: సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు**



**పెద్దకడబూరు, జనవరి 13, ప్రభాతవార్త :** టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి సహకారంతో పెద్దకడబూరు సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు అన్నారు మంగళవారం సొసైటీ సీఈఓ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ ఆంజనేయులు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డైరెక్టర్లు ఎంజీ నరసన్న, సాలే హనుమేష్ లు పాల్గొన్నారు సొసైటీ ద్వారా ఇప్పటివరకు రైతుల అందించిన రుణాలు , వడ్డీ రికవరీ, కొత్త రుణాలకు ప్రతిపాదనలు తదితర వాటిపై సమావేశంలో చర్చించారు ఈ సందర్భంగా చైర్మన్ మీసేవ అంజినేయులు విలేకరులతో మాట్లాడుతూ గత ఖరీఫ్ లో తమ సొసైటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల రైతులకు ఒక కోటి దీర్ఘకాలిక రుణాలు ఎనిమిది లక్షలు స్వల్పకాలిక రుణాలు అందించడం జరిగిందని అలాగే పాత రుణాలకు 50 లక్షల కు సంబంధించి వంద శాతం వడ్డీ రైతుల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు ఇందు కృషిచేసిన సొసైటీ సిబ్బందిని అభినందించారు అలాగే రబీ సీజన్లో రైతులకు అందించే మరో కోటి రుణాలకు జిల్లా కేంద్ర సహకార కార్యాలానికి ప్రతిపాదనలు పంపించామన్నారు అర్హులైన రైతులు సొసైటీ రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని రైతులను కోరారు సొసైటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని కొత్త భవనం కొరకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు సొసైటీ ముందు కాంప్లెక్స్ కొరకు కూడా త్వరలో తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపుతామన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది రాందాస్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సులభంగా పంట రుణాలు మంజూరు చేయాలి

**: ఖరీఫ్-2026, రబీ-2026-27 పంటల రుణ పరిమితుల ఖరారు**

**: జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహణ**



**కర్నూలు, జనవరి 13, ప్రభాతవార్త :**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంట రుణాలు సులభంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖరీఫ్-2026, రబీ-2026-27 కాలాల్లో కర్నూలు జిల్లాలో పండించే పంటలకు రుణ పరిమితులను ఖరారు చేశారు. రైతులతో చర్చించి పంటల రుణ పరిమితులను నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు పంటలు పండించేందుకు అధిక ఖర్చులు భరిస్తున్నారని, కూలీల వ్యయం, పెట్టుబడి, వెచ్చిస్తున్న సమయం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకర్లు సహకార దృక్పథంతో రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం పంట ధరలను కూడా పరిగణలోకి తీసుకుని రుణ పరిమితులు నిర్ణయించినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సీఈఓ రామాంజనేయులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్రారావు, జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకటకృష్ణ, వ్యవసాయ ఏడీ అరుణ కుమారి, ఉద్యానవన శాఖ ఏడీ రాజా కృష్ణారెడ్డి, బనవాసి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రాఘవేంద్ర, మత్స్య శాఖ ఏడీ సంధ్యారాణి, పశుసంవర్ధక శాఖ డీడీ వసంతలక్ష్మి పాల్గొన్నారు. అలాగే కరూర్ వైశ్య బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆక్సిస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు. రైతుల ప్రతినిధులుగా పార్థసారథి, స్వాములు, జనార్ధన్, నాగ ఆంజనేయులు హాజరయ్యారు.

# సురక్ష" డిపాజిట్ పథకాన్ని ప్రారంభించిన విష్ణువర్ధన్ రెడ్డి

**కర్నూలు జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:**
:కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయ భవనమునందు పి.ఐ.సి./ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి 2026 నూతన సంవత్సరమునకు సంబంధించి బ్యాంకు యొక్క క్యాలెండర్ను ఆవిష్కరించడమైనది. అలాగే ఆంధ్రరాష్ట్ర రైతుల పండుగ అయిన మకర సంక్రాతి పండుగ" కానుకగా జిల్లా ప్రజానీకానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతనముగా "సురక్ష" డిపాజిట్ పథకమును ఛైర్మన్ ప్రారంభించినారు. ఈ పథకములో 555 రోజులు డిపాజిట్ చేసిన యెడల సీనియర్ సిటిజన్లకు 8.55 శాతము తో 60 సంవత్సరముల లోపు వారికి 8.00



శాతము తో అధిక వడ్డీని బ్యాంకు కల్పించుచున్నది. ఈ అవకాశము ఈ రోజు అనగా 13.01.2026 నుండి 12.02.2026 వరకు మాత్రమే ఉంటుందని జిల్లాలోని ఖాతాదారులు, రైతు సోదర సోదరీమణులు మరియు శ్రేయోభిలాషులు ఈ"సురక్ష డిపాజిట్ పథకములో డిపాజిట్స్ చేసి అధిక వడ్డీని పొందవలసినదిగా బ్యాంకు ఛైర్మన్ కోరియున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మన్ ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు, ప్రజలకు, సహకార సంఘముల అధ్యక్షులకు, సిబ్బందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ కార్యక్రమమునకు బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి పి. రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లాల సహకార శాఖాధికారులు జి.వెంకట క్రిష్ణ మరియు ఎన్. రామాంజనేయులు , జనరల్ మేనేజరు శ్రీమతి కె. శివలీల డి.జి.యం.లు కె. ఉమామ హేశ్వర రెడ్డి , బి. సునీల్ కుమార్ ,బి.వి. నాగిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంజలి శర్వాణికి అరుదైన గౌరవం

**ఆదోని క్రైమ్ జనవరి 13 ప్రభాతవార్త ::**



ఆదోని మట్టిలో పుట్టి, టీమ్ ఇండియా వరకు ఎదిగిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అంజలి శర్వాణికి అరుదైన గౌరవం దక్కింది. 202526 సీజన్ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళల వన్డే జట్టు కెప్టెన్‌గా ఆమె ఎంపికయ్యారు. మంగళవారం ఈ ప్రకటన వెలువడగానే ఆదోని పేరు రాష్ట్రస్థాయిలో మార్మోగిపోయింది. తన శిష్యురాలు రాష్ట్ర జట్టును నడిపించే స్థాయికి ఎదగడంపై తొలి కోచ్ వెంకటేశులు గర్వం వ్యక్తం చేయగా, ఆదోని క్రీడాభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. గల్లీ నుంచి రాష్ట్ర జట్టు సారథి వరకు సాగిన అంజలి ప్రయాణం ఎందరో యువ క్రీడాకారిణులకు స్ఫూర్తిదాయకం. మన ఆదోని బిడ్డ అంజలి సారథ్యంలో ఏపీ జట్టు మరిన్ని విజయాలు అందుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు .

# కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీవ్ర నిరాశపరిచింది




**కర్నూలు అర్బన్ జనవరి 13 ప్రభాతవార్త :**
భోగిమంటల్లో కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను దగ్ధం చేసి నవైఎస్సార్‌సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి భోగి పండుగ సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను భోగిమంటల్లో దగ్ధం చేస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల హామీలను కాగితాలకే పరిమితం చేసిన కూటమి ప్రభుత్వ పాలనకు ఇది నిదర్శనమని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. భోగి పండుగ రోజున ప్రజల ఆశలను కాల్చివేస్తున్న ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్వీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ.

**: టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ.**



**ఆదోని జనవరి 13 ప్రభాతవార్త :**
ఉజ్వల యువజన పథకం కింద మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పంపిణీ చేశారు. మంగళవారం పట్టణంలోని శంకర్ నగర్ కాలనీవాసులకు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 30 గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు గుడిసె శ్రీరాములు మురళీ శాదిక్ వలి బాబురావు భరత్ వెంకటనారాయణ లక్ష్మీనారాయణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యత పెరిగింది కానీ హోదా పెరిగిందని అనుకోవడం లేదు

**- డాక్టర్ సాయి సుధీర్**

**కర్నూలు హాస్పిటల్ జనవరి 13 ప్రభాతవార్త :**
ఎన్టీఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమితులైన డాక్టర్ సాయి సుధీర్ ప్రస్తుతం కర్నూల్ మెడికల్ కాలేజీలో వైస్ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. తాను ఈ పదవిని గౌరవంగా భావిస్తున్నప్పటికీ, హోదా పెరిగిందని అనుకోవడం లేదని, బాధ్యత మాత్రం మరింత పెరిగిందని భావిస్తున్నానని అన్నారు. వైద్య విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని డాక్టర్ సాయి సుధీర్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడంతో పాటు, ఆసుపత్రి సేవలను మెరుగు పరచేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీతో పాటు కర్నూల్ మెడికల్ కాలేజీ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. వైద్య విద్య, పరిపాలన రంగాల్లో పారదర్శకత, క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన పనితీరును కొనసాగిస్తానని డాక్టర్ సాయి సుధీర్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని పనిచేస్తానని ఆయన తెలిపారు.



# పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

**కర్నూలు మున్సిపల్, జనవరి 13, ప్రభాతవార్తః**
నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తు వారి ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం బి క్యాంపు శానిటేషన్ స్టోర్ వద్ద రూ.82 లక్షల వ్యయంతో పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన 21 రకాల రక్షణ సామాగ్రి పనులను అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు కఠిన పరిస్థితుల్లో శ్రమిస్తున్నారని వారి భద్రత, ఆరోగ్య రక్షణ నగర పాలక సంస్థకు అత్యంత ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. సరైన పనిముట్లు, రక్షణ సామగ్రి అందుబాటులో వుంటే పనిసామార్థ్యం పెరుగుతుందన్నారు. వ్యాధుల నివారణతో పాటు నగరంలో పరిశుభ్రత ప్రమాణాలు పెరుగుపడతాయన్నారు. రూ.82 లక్షలతో 21 రకాల పనిముట్లు కొనుగోలు చేసి కార్మికులకు పంపిణీచేసినట్లు తెలిపారు. 49పుష్ కార్ట్‌లు, ఎప్రాన్‌లు, మాస్కులు, చేతి గ్లౌజులు, రెయిన్ కోట్లు, చెత్తా డబ్బాలు, టబ్‌లు, గడ్డపారలు, చిన్నసైజు ఇనుపరెకులు, పెద్ద సైజు పంజాలు, గొడ్డళ్లు, టాయిలెట్ల బ్రష్‌లు, నాఫా_లిన్ బంతులు వంటి మొత్తం 21 రకాల పనిముట్లు కలిపి 39,809



పనిముట్లు పారిశుద్ధ్య కార్మికులకు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్యధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో జరిగిన హత్యకేసులో ముద్దాయి అరెస్టు

**వెల్దుర్తి, జనవరి13, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఐజి నగర్‌లో షేక్.షరీఫ్, నుర్జహాన్‌బీల పెద్దకుమార్తె ఉజ్మా(36) ఉరఫ్ మాబున్ని అనే వివాహిత మహిళ గత సంవత్సరం అక్టోబర్22న బుధవారం హత్య చేయబడిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మృతురాలి తల్లి నూర్జహాన్ ఫిర్యాదు మేరకు వెల్దుర్తి వడ్డెవీధికి చెందిన షేక్ శిలారుద్దీన్ ఉరఫ్ మున్నాపై హత్య కేసు నమోదు చేశారు. ఆ హత్య జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న మున్నాను పట్టుకునేందుకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక టీంను ఏర్పాటుచేశారు. రాబడిన సమాచారం మేరకు మండలంలోని మదార్‌పురం గ్రామ సమీపంలో బ్రిడ్జి వద్ద ఈనెల12న హత్యకేసు ముద్దాయి మున్నాను వెల్దుర్తి ఎస్సై నరేష్, పోలీస్‌సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్, ఎస్సై నరేష్‌తో కలిసి ముద్దాయి మున్నాను అరెస్టు చూపించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఉజ్మా ఉరఫ్ మాబున్నితో సుంకం వసూలు చేసే షేక్ శిలారుద్దీన్ ఉరఫ్ మున్నాకు పరిచయం ఏర్పడి ఆమెకు ఇంటి ఖర్చుల నిమిత్తం నెలకు రూ.30వేల రుపాయలు ఇచ్చేవాడని ముద్దాయి విచారణలో తెలిపారు. వారి పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసిందన్నారు కొడవళితో వంటగది ప్రక్కన ఉన్న స్టోర్‌రూంలోనికి ఉజ్మాను తీసుకొని వెళ్లి విచక్షణ రహితంగా తలపై, మెడపై నరికాడు. ఉజ్మాను నరికిన సమయంలో తన బట్టలపై రక్తపు మరకలు సైతం



పడగా అవి మార్చుకొని పరారైనట్లు అతడు పోలీసుల విచారణలో తెలిపాడన్నారు. ముద్దాయికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అరెస్టు అయిన ముద్దాయి మున్నాను డోన్ కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుసు_న్నట్లు సిఐ యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై బాలక్రిష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు..!

**: సంక్రాంతి పండగకు ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి : అర్బన్ సీఐ,**

**ఆత్మకూరు జనవరి 13 ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగ ను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో కోడి పంద్యాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు అర్బన్ సీఐ,ఒ. మహేశ్వర్ రెడ్డి అన్నారు మంగళవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలతో దొంగతనాలను నియంత్రించే విధంగా పోలీస్ సేవలు ప్రజలకు విస్తృతంగా అందిస్తామని అన్నారు ముఖ్యంగా సంక్రాంతి పండగను పురస్కరించుకునేందుకు తమ నివాసాలకు తాళాలు వేసి ఊరికివెళ్లే ప్రజలు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు ఇంటిదగ్గర నమ్మకంగా ఉన్న వ్యక్తిని కాపలాగా పెట్టుకుని లేక సీసీ కెమెరాల పర్యవేక్షణలో తమ ఇళ్లలో దాచుకున్న విలువైన వస్తువులపై పోలీసులు ప్రత్యేక నిగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు ప్రజలు ముఖ్యంగా సైబర్ నేరాలపై, దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు నిర్లక్ష్యం చేస్తే కష్టపడి సంపాదించుకున్న విలువైన వస్తువులను పోగొట్టుకోవడం అజాగ్రత్త వల్ల నష్టమే జరుగుతుందని చెప్పారు అసాంఘిక శక్తులకు కొమ్ము కాస్తే తాట తీయగా తప్పదని ఘాటుగా హెచ్చరించారు సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు, కోడి పందాలు వంటి కార్యక్రమాలు



జరిగితే వెంటనే గ్రామీణ పట్టణ ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ముందుకు రావాలని ఆత్మకూరు అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు

# రాయలసీమ ఎత్తిపోతుల పథకానికి ద్రోహం చేసింది వైసిపినే.

**: పట్టణ కోశాధికారి సి విజయలక్ష్మిమి**

**ఎమ్మిగనూరు రూరల్ జనవరి 13 ప్రభాతవార్త :**
రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ద్రోహం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని పట్టణ కోశాధికారి సి విజయలక్ష్మి డిమాండ్ చేశారు . మంగళవారం ఈ సందర్భంగా సి విజయలక్ష్మి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇరిగేషన్ ప్రాజెక్టులపై తెలుగుదేశం పార్టీ పై చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును వ్యతిరేకించారని దానికోసం వేలకోట్ల ప్రజాధనం వృధా తప్ప ఆ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు ఎలాంటి ప్రయోజనం చేకూరిలేదని ఆమె తెలియజేశారు., కేవలం 600 కోట్లతో సిద్దేశ్వరం అలుగు నిర్మించి ఉంటే తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలు సస్యశ్యామలమయ్యేవని, జీవో నెంబర్ 69 కి ఎలాంటి సంబంధం లేకుండా రెండు రాష్ట్రాలు



నీటిని వాడుకునే వాళ్ళమని తెలిపారు. తుంగభద్ర నుంచి రాయలసీమకు వచ్చే 130 టీఎంసీల నీళ్లు వృధా పోతుంటే, 3 వేల కోట్లతో గతంలో చంద్రబాబునాయుడు గుండ్రేవుల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆ ప్రాజెక్టు ప్రజా ప్రయోజనాలకు ముందు వరసలో ఉన్న దాన్ని మీ వైసిపి ప్రభుత్వంలో ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు కరువుతో విలవిలలాడుతున్న 130 గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు 900 కోట్లతో వేదవతి ప్రాజెక్టుకి గ్రీన్ సిగ్నల్ ఇస్తే దాన్ని నిలుపుదల చేసింది మీరు కాదా అని మండిపడ్డారు. రాయలసీమ ద్రోహులని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేల కోట్లు ప్రజాధనాన్ని వృధా చేసి రాష్ట్ర అభివృద్ధిని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకుపోయిన మీరు కాదా అని ఆమె ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని ఆమె మండిపడ్డారు. మా ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదని ఎమ్మిగనూరు అభివృద్ధి అంటే బివి కుటుంబమే సాధ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

**: 11 బైక్‌ల రికవరీ ప్రభుత్వ ఆసుపత్రిలో వరుస దొంగతనాలపై ప్రత్యేక చర్యలు**



**కర్నూలు, జనవరి 13, ప్రభాతవార్త :**
కర్నూలు 3 టౌన్ పోలీసులు మోటార్ సైకిల్ దొంగను అరెస్టు చేశారు. అతని నుండి 11 మోటార్స్ బైక్లను స్వాధీనం చేస్తున్నారు. కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన క్రైమ్ నెంబర్ 505/2025 కేసును ఇన్స్పెక్టర్ శేషయ్య ఆధ్వర్యంలో పోలీసులు విజయవంతంగా ఛేదించారు. కోడుమూరు మండలం పాలకుర్తి కి చెందిన లద్దగిరి ఆలిం భాషను నిందితుడిగా గుర్తించిన పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గత నెల డిసెంబర్ 03న రాజు అనే వ్యక్తి తన బంధువులను చూడటానికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి, మెయిన్ గేట్ నం.4 వద్ద తన ఏపీ 40 ఈఎస్ 0660 నెంబర్ గల యూనికార్న్ మోటార్ సైకిల్‌ను పార్క్ చేసి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినట్లు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవలి కాలంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం నంద్యాల చెక్‌పోస్ట్, అరుంధతి నగర్‌లోని టైల్స్ ఫ్యాక్టరీ వెనుక కంప చెట్ల వద్ద నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం 11 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రికవరీలో పాల్గొన్న కర్నూలు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ పీ.శేషయ్య, ఎస్ఐ ఆశలత, అలాగే వారి సిబ్బంది ఎం.చెంచన్న, ఎస్.సుంకన్న, ఆర్.సంతోష్ కుమార్, బి.చంద్రబాబు నాయుడు, జి.ఎస్.ముజఫర్ రహిమాన్, బి.పాండు నాయక్‌లను డి.ఎస్.పి అభినందించారు.

# సంక్రాంతి పండుగ వేడుకలు



**కర్నూలు సీటీ జనవరి 13 ప్రభాతవార్త:**
సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏపీ మహిళా సమఖ్య ఆధ్వర్యంలో దెవనగర్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. సంక్రాంతి పండుగను ప్రత్యేకంగా రైతులు, మహిళలు సంతోషంగా జరుపుకుంటారన్నారు. కొస్తా ఆంధ్ర లో సంక్రాంతి పండుగ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని హైదరాబాద్ నగరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారందరూ సొంత ఊర్లకు వెళుతారని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో సైతం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు సంప్ర దాయానికి ప్రతీకగా నిలిచాయన్నారు. ముగ్గుల్లో దైవత్వాన్ని చూపించిన మహిళలను డాక్టర్. శంకర్ శర్మ ప్రత్యేకంగా అభినందించారు. సీపీఐ నాయకులు మునెప్ప, జగన్నాథం, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాసులు, శ్రావణి, భారతి, భీసన్న, నాగరాజు, సోమన్న, అశోక్, రమేష్, శ్రీకాంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కౌన్సిలర్లకు ఒకటే.. సంక్రాంతి పండుగ..?

**: కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ.**



**ఆదోని జనవరి 13 ప్రభాతవార్త :**
రాష్ట్రమంతా 14 15 16 తేదీలలో సంక్రాంతి పండుగ జరుపుకుంటుంటే ఆదోనిలో వైసిపి కౌన్సిలర్లకు మాత్రం 13వ తారీకు నుంచే సంక్రాంతి పండుగ ప్రారంభమైందని కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం బడ్జెట్ కౌన్సిల్ సమావేశాలు జరగాల్సి ఉండగా కౌన్సిల్కు వైసిపి కౌన్సిలర్లు రాకుండా ఉండటం వెనుక అంతరాయం ఏంటో కానీ సంక్రాంతి పండుగ సాకుల మీద దొబ్బుతూ కౌన్సిల్ వాయిదా అని ఛైర్మన్ లోకేశ్వరి చెప్పడమేంటని బిజెపి కౌన్సిలర్లు ప్రశ్నించారు. వైసిపి కౌన్సిలర్లకు ఆదోని సమస్యలు అభివృద్ధి పట్టలేదని అన్నారు. కౌన్సిల్ సమావేశం కోసం మునిసిపల్ అధికారులు పడిగాపులు కాశారు. ఆలస్యంగా మున్సిపల్ ఛైర్మన్ కౌన్సిల్ హాల్ కు వచ్చి కౌన్సిల్ వాయిదా ఉన్నట్లు తెలిపారు. ఏదేమైనాప్పటికీ వాయిదా సంగతి పక్కన పెడితే ఆదోని పుర ప్రజల సమస్యలు వైసిపి కౌన్సిలర్లకు పట్టదని బిజెపి కౌన్సిలర్లు ప్రశ్నించారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**మిడుతూరు, జనవరి 13, ప్రభాతవార్త :**
రాష్ట్రం ప్రభుత్వం అంధిస్తున్న ముఖ్యమంత్రి సహాయ రిలీఫ్ ఫండ్‌ను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని నియోజవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు.. మంగళవారం మండల పరిధిలోని ఉప్పలదడియా గ్రామానికి చెందిన షేక్ సోఫియాబీ కి మంజూరు రూ.63,781 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా వేస్తున్న సి.సి.రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు కాతా రమేష్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాజశేఖర్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సర్వోత్తమరెడ్డి, చింతలపల్లి వేంకటేశ్వర్‌రెడ్డి, వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరసింహా గౌడ్, గోకారి, గుడిపాడు మహేష్, మనోహర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, దేరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నాగేంద్ర, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంచలనాలకు మారు పేరు వార్త జాతీయ దినపత్రిక




**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధిః**
సంచలనాలకు మారుపేరుగా వార్త జాతీయ దినపత్రిక నిలిచిందని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. 2026 వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ 2.30 గంటలకు అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త జాతీయ దినపత్రిక సంచలనాలకు మారుపేరని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ కాంగ్రెస్ పార్టీ గెలువడానికి అహరి ్నశలు ఆ పత్రిక అందులో పనిచేస్తున్న పాత్రికేయులు పోరాటం చేసి విజయం సాధించారని చెప్పారు. అలాగే పార్టీలకతీతంగా వార్తలు రాయడంలో వార్త విలేఖరులు మేటిగా నిలిచారని అందుకే పత్రికకు నేటికి పాఠకుల అదరణ ఉందన్నారు. ముఖ్యంగా వివాదాలకు దూరంగా ఏవరికి తలవంచకుండా పార్టీలకు కొమ్ముకాయకుండా వార్తలు ప్రచురించడంలో అన్నిపత్రికలకు ధీటుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్త అంటే ఒక బ్రాండ్ అంటూ నేటికి సంచలనాలకు మారుపేరుగా నిలుస్తున్న వార్త దినపత్రికకు అలాగే నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న జిల్లా ఇంచార్జీ మరియు అన్ని నియోజకవర్గాల, మండలాల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు సంక్రాంతి మరియు శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మాఖం సుబ్బరాయుడు, రిపోర్టర్ గడ్డం సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

# కుంటనహాళ్ లో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్.

**కర్నూలు సీటీజనవరి 13 ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం కుంటనహాళ్ గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభం అవుతుందని వైసీపీ నాయకులు శివరామ్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మెదటి బహుమతి పది వేలు కుంటనహాళ్ సర్పంచ్ లక్ష్మమ్మ రెండవ బహుమతి ఐదు వేల రూపాయలు మల్లికార్జున అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న దలచినవారు స్నేహ పూర్వకంగా కలిసి మేలసి అడాలని కోరారు.